క్లుప్తంగా

వరి పంటకు పాముపొడ తెగులు



రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఏఓ సంగీత

దెంకాడ: వరి పంటకు పాముపొడ తెగులు ఆశించిందని మండల వ్యవసాయాధికారి టి.సంగీత సూచించారు. మండలంలోని చింతలవలసలో శుక్రవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరి పంటకు పాముపొడ తెగులు ఆశించిందని, దీని నివారణకు లీటర్ నీటిలో 2 ఎం.ఎల్ హెక్సాకొనజోల్ కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ రామకోటి, వ్యవసాయ సహాయకులు దివ్యప్రవళిక, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఖాదర్‌బాబా జయంతి

విజయనగరం టౌన్: సూఫీ ఆధ్యాత్మిక చక్రవర్తి హజరత్ ఖాదర్ వలీ బాబా 129వ జయంతిని బాబా దర్గా, దర్బార్‌లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, ఏటీకే వెలుగు అనాథ, వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు డాక్టర్ ఖలీల్‌బాబు నేతృత్వంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ రక్తనిధి కేంద్రం వైద్యులు ఎం.వైష్ణవి, బి.అప్పలనాయుడు, ఎస్.మురళీకృష్ణ, జె.హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న వక్తలు, బోధనేతర సిబ్బంది

విజయనగరం రూరల్: స్థానిక జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయంలో డిస్ట్రిక్ట్ ఆఫీస్ మాన్యువల్ అండ్ ఆఫీస్ మేనేజ్‌మెంట్‌పై బోధనేతర సిబ్బందికి శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.జయసుమ, డిప్యూటీ రిజిస్ట్రార్ కె.గంగరాజు ఆధ్వర్యంలో విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ పీవీ భోగారావు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బీడీఎం కె.శరణ్య, జనరల్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, సైబర్ వాల్ట్ ఎడ్జ్ బీమా ప్రయోజనాలను వివరించారు.

ఉపాధి వేతనం పెరగాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రామ్‌సుందర్ రెడ్డి

విజయనగరం ఫోర్ట్: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న వేతనదారులకు చెల్లిస్తున్న సగటు వేతనాన్ని పెంచాలని కలెక్టర్ ఎస్. రామ్‌సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ఉపాధిహామీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పథకం స్థితిగతులు, పనులతీరు, జాబ్‌కార్డ్స్, తదితర అంశాలపై ఆరా తీశారు. సమావేశంలో డ్వామా పీడీ ఎస్. శారదాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలకృష్ణ తీరు సరికాదు..



రేగాన శ్రీనివాసరావు

నెల్లిమర్ల: అసెంబ్లీ సమావేశాలలో భాగంగా హిందూపురం శాసనసభ్యుడు బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బాలకృష్ణ మానసిక పరిస్థితి సరిగా లేదన్నారు. గతంలో కూడా అతనికి మెంటల్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారని, అటువంటి వ్యక్తి ఎదుటవారిపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. అసలే బాలకృష్ణే ఒక సైకో అని తెలిపారు. హత్య చేసిన బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు ఇవ్వడం బాధాకరమన్నారు.

సందర్శన..



వన్‌స్టాప్ సెంటర్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ

విజయనగరం ఫోర్ట్: పట్టణంలోని వన్‌స్టాప్ సెంటర్‌ను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేయడంతో పాటు సెంటర్‌ను ఆశ్రయించిన బాధితుల వివరాలపై ఆరా తీశారు. బాధితులకు సకాలంలో సహాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ టి. విమలారాణి, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సాయివిజయలక్ష్మి, ఏఎస్సై శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిలో పర్యాటకం పడకేసింది..

- ప్రారంభించకుండానే శిథిలమైన పర్యాటక భవనాలు
- కన్నెత్తి చూడని పర్యాటకశాఖ అధికారులు
- నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం



ప్రారంభించకుండానే పైకప్పు ఊడిన రిసార్ట్స్



చింతపల్లిలో శిథిలమైన పర్యాటకశాఖ భవనాలు

పూసపాటిరేగ: జిల్లాలో తీరప్రాంత గ్రామమైన చింతపల్లిలో పర్యాటకం పడకేసింది. 2016లో సుమారు కోటి రుపాయలతో భవనాలు నిర్మించి అరకొర పనులతో వదిలేశారు. పర్యాటక భవనాలు నిర్వహణకు నోచుకోకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. చింతపల్లి బీచ్‌కు సంవత్సరం పొడువునా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచి నుంచి వచ్చిన పర్యాటకులకు బీచ్‌లో కనీస అవసరమైన మరుగుదొడ్ల సౌకర్యం లేదు. అలాగే బీచ్‌లో నిలువ నీడ లేకపోవడంతో పాటు కనీసం తాగునీటి సౌకర్యం కూడా ఉండదు. బీచ్ సమీపంలో బ్రిటీష్ కాలం నాటి లైట్‌హౌస్, తిరుమల ప్యూజిటెక్ పర్యాటకులను కట్టిపడేస్తాయి. కాని చింతపల్లి బీచ్‌లో మాత్రం పర్యాటకులు కనీస మౌలిక సదుపాయాలకు దూరంగా గడుపుతున్నారు. నిత్యం వందలాది మంది పర్యాటకులు చింతపల్లి బీచ్‌కు వస్తున్నప్పటికీ పర్యాటక భవనాలు నిర్వహణకు నోచుకోకపోవడం.. రిసార్ట్స్ పనిచేయక పోవడంతో నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. పర్యటకానికి అవసరమైన చోట నిధులు వెచ్చించని ప్రభుత్వం.. నిరుపయోగంగా ఉన్న చోట నిధులు దుబారా చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పర్యాటక భవనాల నిర్వహణపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

వెనుదిరుగుతున్న పర్యాటకులు

చింతపల్లి బీచ్‌కు వచ్చిన పర్యాటకులు ఎటువంటి మౌలిక సదుపాయాలు లేకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన పర్యాటక భవనాలు నిర్వహణకు నోచుకోకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. జిల్లాలో ఏకైక తీరప్రాంతమైన చింతపల్లి బీచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి.

కె. వెంకటరావు, పర్యాటకుడు విజయనగరం

వందల సంఖ్యలో పర్యాటకులు

చింతపల్లి బీచ్‌కు నిత్యం వందల సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. బీచ్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నప్పటికీ పర్యాటక శాఖ అధికారులు చేసింది శూన్యం అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిధులతో నిర్మించిన పర్యాటక భవనాలు, రిసార్ట్స్‌ను గాలికి వదిలేశారు. కనీసం సెక్యూరిటీ గార్డులను కూడా నియమించలేదు. పర్యాటకశాఖ నిధులు అవసరమైన చోట వినియోగించాలి.

– ఎస్. గౌరీశంకరరావు, పర్యాటకుడు, పూసపాటిరేగ

సిరిమాను చెట్టుకు పూజలు



సిరిమానుకు పూజలు చేస్తున్న భక్తులు

విజయనగరం టౌన్: పైడితల్లి అమ్మవారి జాతరలో కీలకమైన సిరిమాను హుకుంపేటలోని పూజారి ఇంట వద్ద తయారవుతోంది. వందలాది మంది భక్తులు శుక్రవారం హుకుంపేట చేరుకుని సిరిమాను చెట్టుకు ముగ్గులు, పసుపు, కుంకుమలు సమర్పించారు. మరోపక్క వడ్రంగులు చింతమానును సిరిమానుగా తీర్చిదిద్దుతున్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి



పౌష్టికాహార ప్రదర్శనలో అంగన్‌వాడీ కార్యకర్తలు

పూసపాటిరేగ: గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని వైద్యాధికారి కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని వెంపడాం గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి ఆహారం తీసుకున్నప్పుడు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పిన్నింటి శ్రీనివాసరావు, పిన్నింటి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రామ్‌సుందర్ రెడ్డి

- కలెక్టర్ రామ్‌సుందర్ రెడ్డి

నెల్లిమర్ల: మండల కేంద్రంలోని ఈవీఎంల గొడౌన్‌ను కలెక్టర్ రామ్‌సుందర్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. షట్టర్లకు వేసిన సీళ్లను తెరిపించి, లోపల గదుల్లో ఉంచిన ఈవీఎంలను పరిశీలించారు. మొత్తం ఏడు నియోజకవర్గాల గదులను తనిఖీ చేశారు. అనంతరం సీళ్లు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని సూచించారు. తనిఖీలో ఆర్డీఓ డి.కీర్తి, అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు, ఆర్అండ్‌బీ ఈఈ జేమ్స్, నెల్లిమర్ల తహసీల్దార్ కె.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ జయరామ్, ఎన్నికల సూపరింటిండెంట్ భాస్కరరావు, ఎలక్షన్ డీటీ వీవీఆర్ జగన్నాథరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సముద్రపు రామారావు, అప్పికొండ రవికుమార్, రవ్వా నాని, అదపాక చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి తగ్గించాలి



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులు

విజయనగరం అర్బన్: ఆర్టీసీలో అమలవుతున్న స్త్రీ శక్తి పథకం వల్ల కండక్టర్లు ఎదుర్కొంటున్న ఒత్తిడిని తగ్గించేలా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఎన్ఎంయూ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆర్టీసీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. కాలం చెల్లిన టిమ్స్ స్థానంలో కొత్త మెషీన్లు అందించాలని కోరారు. ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శి పీజీ రాఫెల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యూనియన్ జిల్లా, డిపో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గుదల ప్రయోజనాలపై అవగాహన



మాట్లాడుతున్న కార్పొరేషన్ కమిషనర్ నల్లనయ్య

- కార్పొరేషన్ కమిషనర్ పల్లి నల్లనయ్య

విజయనగరం: జీఎస్టీ తగ్గుదల వల్ల కలిగే ప్రయోజాలను ప్రజలకు వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులకు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇంటింట ప్రచారంతో పాటు మేళాలు, ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేసి జీఎస్టీ తగ్గుదల వల్ల కలిగే లాభాలను వివరించాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎస్సీ ఉప వర్గీకరణ పత్రాలు అందజేయండి

విజయనగరం ఫోర్ట్: ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో 20 కేటగిరీల్లో 91 పోస్టుల భర్తీకి సంబంధించి ఎస్సీ అభ్యర్థులు ఉప వర్గీకరణ ధ్రువపత్రాలను అందజేయాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. దేవీమాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 6వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా లిఖిత పూర్వకంగా అందజేయాలని పేర్కొన్నారు.

హేతుబద్ధీకరణకు సహకరించండి

విజయనగరం అర్బన్: పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ జరుగుతోందని, దీనికి రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భండా డీఆర్ఓ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 126 పోలింగ్ కేంద్రాల్లో 1200 కంటే ఎక్కువ సంఖ్యలో ఓటర్లు ఉన్నారని తెలిపారు. 1200 కంటే ఎక్కువ ఉన్నచోట అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. అలాగే కొత్తగా ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు చేయడానికి చేసిన దరఖాస్తుల స్థితిగతులను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చునని తెలిపారు. సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ భాస్కరరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

చెట్లతో మానవాళికి ప్రయోజనం



మొక్క నాటుతున్న ఇన్‌చార్జ్ వైస్ చాన్స్‌లర్ బి.రాజ్యలక్ష్మి

విజయనగరం రూరల్: చెట్లతో మానవాళికి ఎంతో ప్రయోజనం ఉందని జేఎన్‌టీయూ జీవీ ఇన్‌చార్జ్ వైస్ చాన్స్‌లర్ బి. రాజ్యలక్ష్మి అన్నారు. జాతీయ ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాంపస్ ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆర్.రాజేశ్వరరావు, వి.మణికుమార్, వివిధ ఇంజినీరింగ్ కళాశాలల ఎన్ఎస్ఎస్ అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో వైద్యశిబిరాలు

- డీఎంహెచ్ఓ జీవనరాణి

విజయనగరం ఫోర్ట్: పైడితల్లి పండుగ సందర్భంగా ఆరు ప్రాంతాల్లో.. విజయనగరం ఉత్సవాల్లో 15 ప్రాంతాల్లో వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బందితో మూడు షిఫ్టుల్లో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు డీఎంహెచ్ఓ ఎస్. జీవనరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6,7 తేదీల్లో రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, కోట జంక్షన్, అమ్మవారి కోవెల వెనుక వైపు, దాసన్నపేట రోడ్, గుమ్చి, కృష్ణ టెంపుల్ వద్ద మూడు షిఫ్టులలో ఇద్దరు వైద్యులు, పారామెడికల్ సిబ్బందితో 24 గంటలు పాటు ప్రథమ చికిత్స వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే విజయనగరం ఉత్సవాలు సందర్భంగా 5వ తేదీ నుంచి 7 వరకు కార్యక్రమాలు జరుగు వివిధ ప్రాంతాల్లో 15 ప్రథమ చికిత్స వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అన్నదానం

భోగాపురం: మండల కేంద్రంలోని పోస్టాఫీస్ వద్ద కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు వెయ్యి మందికి పైగా భక్తులు అమ్మవారి ప్రసాదం స్వీకరించారని కమిటీ సభ్యులు మాత నవీన్‌కుమార్, బొల్లు త్రినాథ్, ఆళ్ల అప్పలస్వామి, తదితరులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో పైడితల్లి ఘటాలకు పూజలు

విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పైడితల్లి సిరిమానోత్సవంలో భాగంగా స్థానిక కోట్లమాదప్పవీధి వాసులంతా అమ్మవారి ఘటాలను ఏర్పాటు చేసి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పైడిమాంబ కళాపీఠం వ్యవస్థాపకుడు ఆర్.సూర్యపాత్రో, ప్రతినిధులు ఎస్. అచ్చిరెడ్డి స్వామి ఆధ్వర్యంలో దీక్షాపరులు అమ్మవారికి పూజలు నిర్వహించి, భజనలు చేపట్టారు. మధ్యాహ్నం సుమారు రెండువేల మందికి అన్నదానం చేపట్టారు. సాయంత్రం ఘటాలు, చీర, సారెలను పట్టుకుని చదురుగుడికి వెళ్లి పైడిమాంబకు మొక్కులు చెల్లించారు.

జీఎస్టీ ఆదాపై అవగాహన కల్పించండి

- కలెక్టర్ రామ్‌సుందర్ రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ రామ్ సుందర్‌రెడ్డి

విజయనగరం అర్బన్: కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ ఎం. రామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. దీని కోసం సమగ్ర కార్యాచరణను రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూపర్ జీఎస్‌టీ – సూపర్ సేవింగ్స్‌పై నెల రోజుల పాటు నిర్వహించాల్సిన కార్యక్రమాలు, పారిశుధ్యం, సీజనల్ వ్యాధులు, పీఎం కుసుమ్, కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు, సోలార్, విండ్ ప్రాజెక్ట్‌లపై ఆయన జిల్లాల వారీగా సమీక్షించారు. అనంతరం కలెక్టర్ రామ్‌సుందర్ రెడ్డి మాట్లాడుతూ.. జీఎస్టీ శ్లాబులను మార్చడం ద్వారా తగ్గిన ధరల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇంటింటికీ వెళ్లి జీఎస్‌టీ తగ్గింపు వల్ల కలిగే ఆదాపై వివరించడంతో పాటు పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించాలన్నారున. కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.సేదు మాధవన్, జీఎస్టీ కమిషనర్ నిర్మలజ్యోతి, అసిస్టెంట్ కమిషనర్ కె.వెంకటరమణ, సీపీఓ పి.బాలాజీ, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ లక్ష్మణరావు పాల్గొన్నారు.

వర్క్‌షాపు విజయవంతం



కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు, ఉద్యోగులు

విజయనగరం రూరల్: జిల్లా కేంద్రంలోని కేంద్రియ గిరిజన విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రీయ కర్మయోగి శిక్షణ వర్క్‌షాప్ విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించిన యూజీసీ డిప్యూటీ సెక్రటరీ వినోద్ సింగ్ ఉద్యోగులు, సిబ్బందికి సిటిజన్ సెంట్రిక్ సేవలు అందించడంలో పలు సూచనలు చేశారు. వైస్ చాన్స్‌లర్, ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్ మాట్లాడుతూ.. జవాబుదారీతనంతో పనిచేసి విశ్వవిద్యాలయానికి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ జితేంద్ర మోహన్‌మిశ్రా, డీన్ శరత్‌చంద్రబాబు, లైబ్రేరియన్ ఎస్ఆర్ కొల్లే, పీపీపీ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి

- జేఎన్‌టీయూ జీవీ ఇన్‌చార్జ్ వీసీ డి.రాజ్యలక్ష్మి



ఫ్రెషర్ విద్యార్థులతో జేఎన్‌టీయూ జీవీ ఇన్‌చార్జ్ వీసీ ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి, కస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి

విజయనగరం అర్బన్: విద్యార్థి దశ నుంచి కలలు కనాలని. వాటిని సాధించేందుకు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని జేఎన్‌టీయూ జీవీ ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి అన్నారు. స్థానిక సీతం ఇంజినీరింగ్ కళాశాలలో కాంకోర్డియా–2025 పేరుతో శుక్రవారం జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 21వ శతాబ్దంలో క్రిటికల్ థింకింగ్, సృజనాత్మకత, కమ్యూనికేషన్ అత్యంత అవసరమన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐటీ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి కిషోర్ మాట్లాడుతూ.. కృత్రిమ మేథస్సు నైపుణ్యత ఉన్నవారికి ఉద్యోగావకాశాలు అధికంగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అండ్ కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి , కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినూత్న ఆవిష్కరణలకు వేదిక హ్యాకథాన్



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వైఎంసీ శేఖర్

దెంకాడ: ఇంజినీరింగ్ విద్యార్థుల్లో దాగిఉన్న వినూత్న ఆవిష్కరణలకు హ్యాకథాన్ ఓ వేదికని ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైఎంసీ శేఖర్ అన్నారు. కళాశాలలో ఇంటర్నల్ స్మార్ట్ ఇండియన్ హ్యాకథాన్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 120 జట్లు పోటీల్లో పాల్గొనగా 50 జట్లు ఇన్‌స్టిట్యూట్ స్థాయి హ్యాకథాన్ విజేతలుగా నిలిచాయి. అనంతరం ప్రిన్సిపాల్ శేఖర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా దేశ భవిష్యత్ ఆవిష్కరణలు వస్తాయన్నారు. కార్యక్రమంలో సమన్వకర్త ఎం.వంశీ, అధ్యాపకుడు ఆర్.రమేష్, ఐసీసీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శివసుబ్రహ్మణ్యం, జి.పవన్‌కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆత్మస్థైర్యం



బహుమతులు అందుకున్న విజేతలతో అతిథులు

విజయనగరం: విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని రోటరీక్లబ్ పూర్వపు గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. రోటరీ యువజనోత్సవాల్లో భాగంగా నెల రోజులుగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి శుక్రవారం స్థానిక కొత్త అగ్రహారంలో ఉన్న రోటరీ కమ్యూనిటీ హాల్‌లో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు బీవీ శ్రీనివాసరావు, డాక్టర్ బి.రాధికారాణి, బి. హేమకుమార్, నీతా విజ్వని, మాటూరు మురళీకృష్ణ, ప్రవీణ్ కుమార్ అంచాలియా, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

- మాజీ మంత్రి ముత్తంశెట్టి



కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భోగాపురం: విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకుని లక్ష్యాలను చేరుకోవాలని అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కపులవాడ గ్రామంలో ఉన్న అవంతి రీసెర్చ్ అండ్ టెక్నలాజికల్ అకాడమీ, అవంతి పాలిటెక్నికల్ కాలేజ్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ తమ బలహీనతలను తెలుసుకుని వాటిని అధిగమించే స్థాయికి చేరుకోవాలని సూచించారు. విజయనగరం జేఎన్‌టీయూ డైరెక్టర్ ఆఫ్ అకడమిక్ ప్లానింగ్ డాక్టర్ కె.చంద్రభూషణరావు మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ విద్యార్థులు ఇతరులకు రోల్ మోడల్‌గా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏయూ ప్రొఫెసర్ బల్ల అప్పారావు, అవంతి కళాశాలల ప్రిన్సిపాళ్లు పి. గోవిందరావు, డాక్టర్ హెచ్. మల్లేశం దొర, వైస్ ప్రిన్సిపాల్ కె. భాస్కరరావు, ముత్తంశెట్టి మహేష్, జి. అశోక్ కుమార్, కె. హేమ, తదితరులు పాల్గొన్నారు.